
మామడ : న్యూలింగంపెల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



నిర్మల్‌టౌన్ : ప్రచారంలో పాల్గొన్న రిజ్వాన్, నాయకులు



నర్సాపూర్(జి) : ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# మహేశ్వర్‌రెడ్డి.. ఐరన్ లెగ్..

- ఆయన ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ భూస్థాపితం
- పని చేసే నాయకుడిని గెలిపించండి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి
- ఊరూరా ఘన స్వాగతం

దిలావర్‌పూర్ నవంబర్ 21 : బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మహేశ్వర్‌రెడ్డి ఐరన్ లెగ్ అని.. ఆయన ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ భూస్థాపితం అవుతుంది.. ఆదివారం వచ్చిపోయో నాయకుడు మన నిర్మల్ ప్రజలకు అవసరమా.. అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గుండంపల్లి, సముందర్‌పల్లి, కాండ్లీ, మాడెగాం, కదిలి, న్యూ లోలం, దిలావర్‌పూర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో యువకులు, మహిళలు నృత్యాలు చేస్తూ డప్పు చప్పుళ్లతో స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓట్ల కోసం మన ముందుకు వస్తున్న బీజేపీ అభ్యర్థి ఆయన ఎమ్మెల్యేగా ఉన్న రోజుల్లో మన ఊర్లకు ఏమైన పనులు చేసిండా.. ఆదివారం వచ్చి పోయోండే తప్ప ఆయన చేసిందేమీ లేదని మండిపడ్డారు. గుండంపల్లికి ఐదు సంవత్సరాల కాలంలో ఎన్ని నిధులు ఇచ్చిండో చెప్ప గలడా అని సవాల్ విసిరారు. తాను ఎంతో అభివృద్ధి చేశానని పేర్కొన్నారు. తెలంగాణ రాక ముందు మన రాష్ట్రం ఎట్లుండే ఇప్పుడు ఎట్లుంది ఆలోచించాలని కోరారు. ఎన్నికలు రాగానే ఆగం ఆగం కాకుండా పని చేసిన నాయకుడిని, పార్టీని గుర్తుంచుకొని ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్ముల చిన్న దేవేందర్‌రెడ్డి, బన్సపల్లి సహకార సంఘం చైర్మన్ పీవీ రమణా రెడ్డి, డాక్టర్ సుభాష్‌రావు, రైతు బంధు సమితి జిల్లా సభ్యులు ఏలాల చిన్నారెడ్డి, పాల్దె అనిల్, గంగారెడ్డి, ముత్యంరెడ్డి, కోడే రాజేశ్వర్ ఇప్ప నర్సారెడ్డి, భోజారెడ్డి, గంగారెడ్డి, శేఖర్‌రెడ్డి తిరుపతి రెడ్డి, భుజంగ్‌రావు, మారుతి పటేల్, సరిత, దత్తురాం, రాజు, వెంకట్‌రావు, అనంద్‌రావు, అరుణ్, అన్వర్‌ఖాన్, స్వామి గౌడ్, ఒడ్నం కృష్ణ, గంగయ్య, సాయి పాల్గొన్నారు.


నిర్మల్‌చైన్‌గేట్ : ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు


సోన్ : బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీకి చెందిన యువకులు

### కాంగ్రెస్, బీజేపీకి బుద్ధి చెప్పాలి

నిర్మల్ చైన్‌గేట్, నవంబర్ 21 : నిర్మల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఓయూ జేఏసీ ఆధ్వర్యంలో నిర్మల్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు డా. ఎల్చాల దత్తాత్రేయ, బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి అమరవేణి నర్సాగౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు అనుముల భాస్కర్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌కు ఓట్ల ద్వారా బుద్ధి చెప్పాలన్నారు. కారు గుర్తుకు ఓటేసి ఐకేరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఓయూ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాండు జాదవ్, ఉపాధ్యక్షుడు మల్లెల స్వామి, నాయకులు ఎడిపెల్లి సందీప్, ఏరా ప్రశాంత్, సంతోష్, చెలిమల శివ కుమార్, కలోని నాయకులు కొండాజీ రాఘవేంద్రచారి, ఎండీ బసీర్, ఎస్కే రఫీ, సంపంగి జెమిని, మామిడిపల్లి నవీన్ పాల్గొన్నారు.


దిలావర్‌పూర్ : మంత్రి ప్రచారంలో పాల్గొన్న మహిళలు, గ్రామస్తులు

### నిర్మల్‌లో..

నిర్మల్ టౌన్, నవంబర్ 21 : పట్టణంలోని 23 వార్డుల్లో సోషల్ మీడియా టీం ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. సంక్షేమ పథకాలను మైనార్టీలకు సోషల్ మీడియా నిర్మల్ జిల్లా నిర్వాహకుడు రిజ్వాన్ వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఇంద్రకరణ్‌రెడ్డిని గెలపించాలని విజ్ఞప్తి చేశారు.

### అల్లోలను గెలిపించాలి

మామడ, నవంబర్ 21 : ఈ నెల 30వ తేదీన జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో నిర్మల్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిని కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని డీసీసీబీ మాజీ చైర్మన్ కొరిపెల్లి రాంకిషన్‌రెడ్డి పేర్కొన్నారు. మామడ తండాలో ఆయన ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ హన్మగౌడ్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌గౌడ్, నాయకులు భాస్కర్ రావు, మేకం అశోక్ తదితరులు పాల్గొ న్నారు. అలాగే న్యూలింగంపెల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కాలేరు లింగ య్య, పాకాల గంగాధర్‌గౌడ్, లింగయ్య, భూమ న్న, సాగర్, దినేశ్, రాజు ఉన్నారు.

### మంత్రి కోడలు ప్రచారం

సోన్, నవంబర్ 21 : సోన్ మండలం జాఫ్రాపూర్, సిద్ధులకుంట గ్రామాల్లో మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి కోడలు దివ్యారెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఇంద్రకరణ్‌రెడ్డి గెలుపునకు అందరూ కృషి చేయాలని కోరారు. సర్పంచ్ సునీత ప్రకాశ్‌రెడ్డి, అల్లోల వినోదమ్మ, పల్లవి, కవితారెడ్డి, నాయకులు సాయారెడ్డి, హైమాద్ ఉన్నారు. సోన్ మండలం గంజాల్ గ్రామానికి చెందిన బీజేపీకి చెందిన యువకులు బీఆర్ఎస్‌లో బీఆర్ఎస్ మండల కన్వీనర్ మోహినొద్దీన్, మల్లయ్య, మహేందర్, భాస్కర్, శ్రీధర్, ముత్యాలు పాల్గొన్నారు. సోన్, నిర్మల్ మండలాల్లో ఇంటింటికీ వెళ్లి నాయకులు ప్రచారం నిర్వహించారు. 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని జడ్పీటీసీ జీవన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణ ప్రసాద్‌రెడ్డి, కన్వీనర్ మోహినొద్దీన్ కోరారు.

### నర్సాపూర్(జీ)లో..

నర్సాపూర్(జీ) నవంబర్ 21 : మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. రాంపూర్, మండల కేంద్రంలో నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ చిన్న రామయ్య మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటువేసి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సర్పంచ్ రాంరెడ్డి, ఎంపీటీసీ మల్లేశ్, ఆర్‌బీఎస్ జిల్లా సభ్యుడు కొండ్ర రమేశ్, గోపిడి గంగారెడ్డి, నాయకులు ఫసి, బర్కుంట గంగారాం, బర్కుంట రాము, నారాయణ., మజార్, జుబేర్, ఆయిటి మహేశ్, శంకర్, రైస్ ఖాన్, దొర రాజు, జుక్కన్న మెయినొద్దీన్, నవీన్, ప్రవీణ్, జీవన్ రావ్, ఇర్ఫాన్, సూర నారాయణ, సక్కరి ముత్యం, ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించాలి


ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న స్వీప్ జిల్లా నోడల్ అధికారి విజయలక్ష్మి

మామడ, నవంబర్ 21 : ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని స్వీప్ జిల్లా నోడల్ అధికారి విజయలక్ష్మి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వారసంతలో ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ వచ్చే ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎంపీడీవో రమేశ్, ఎంపీవో గోవర్ధన్, ఈజీఎస్ ఏపీవో శివాజీ,సెర్ఫ్ ఏపీఎం అరుణ, మండల పంచాయతీ కార్యదర్శులు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సెర్ఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కుటుంబకలహాలతో యువకుడి ఆత్మహత్య

పెంబి, నవంబర్ 21 : కుటుంబ కలహాలతో చెరువులో దూకి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్ఐ రజినీ కాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన షేక్ అమీర్ (35) కొద్ది రోజులుగా భార్యతో తరుచూ గొడవపడేవాడు. వారం రోజుల క్రితం ఇంట్లో తగాదా జరుగడంతో అతడి భార్య కడెంలోని వాళ్ల అమ్మ ఇంటికి వెళ్లింది. దీంతో అతను మద్యానికి బానిసయ్యాడు. సోమవారం సాయంత్రం మండల కేంద్రంలోని భీమన్న చెరువు వద్ద మద్యం తాగాడు. మద్యం మత్తులోనే చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు మంగళవారం మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### ఎన్నికలను ప్రశాంతంగా జరిగేలా చూడాలి

సోన్, నవంబర్ 21 : ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను ఎన్నికలను ప్రశాంతంగా జరిగేలా చూడాలని నిర్మల్ రూరల్ సీఐ శ్రీనివాస్ అన్నారు. నిర్మల్ మండలం ముజ్గి గ్రామంలో మంగళవారం సాయంత్రం కార్డన్ సెర్చ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎస్ఐ చంద్రమోహన్, పోలీసు సిబ్బంది, తదితరులున్నారు.

### ఆర్థిక సాయం

లక్ష్మణచాంద, నవంబర్ 21 : మునిపెల్లి గ్రామానికి చెందిన సంగెం బద్దన్నకు మంగళవారం బీఆర్ఎస్ పార్టీ మండల ఇన్‌చార్జి అల్లోల సురేందర్ రెడ్డి రూ.15 వేల సాయం అందజేశారు. సంగెం బద్దన్నను ముఖ్యమంత్రి కేసీఆర్ సభ కు వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు విరిగిపోయింది. ఆయన మునిపెల్లిలోని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బీఆర్ఎస్ మండ ల కన్వీనర్ కొరిపెల్లి కృష్ణారెడ్డి, నాయకులు గురాల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

### మొక్కల కేంద్రం సందర్శన

నిర్మల్ టౌన్, నవంబర్ 21 : జిల్లా కేంద్రంలోని మహాత్మాజ్యోతిరావుపూలే బాలికల విద్యార్థులు మంగళవారం మొక్కల కేంద్రాన్ని సందర్శించారు. హెచ్ఎం మోహన్ పాల్గొన్నారు.